RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :332 ఆదివారం , మార్చి 29, 2026, పేజీలు -20 వెల :5/-

## ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

## తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని - మిగతా2లో

## భద్రాచలంలో గవర్నర్ దంపతులు


## భద్రగిరి మార్గ్‌ను ప్రారంభించిన శుక్లా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భద్రాచలంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని పట్టాభిషేక మహోత్స వాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు తిలకించారు. బద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా సాగింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే - మిగతా2లో

## ఇరాన్ నేత మొజ్తబా ఖమేనీ కూడా మరణించే ఉంటాడు

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా సైనిక దాడులు ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని తుడిచి పెట్టాయని, దీంతో ఆ దేశంలో నాయకత్వం లేకుండా పోయిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అమెరికాలోని మయామిలో జరిగిన ఫ్యూచర్ - మిగతా2లో

## బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా యువతను హెచ్చరించరు. ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, - మిగతా2లో

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే. - మిగతా2లో

## బిఆర్ఎస్ ఆడే పోటీలను నిర్వహించలేం

### క్రీడాపోటీల్లో పాల్గొనడం లేదన్న కెటిఆర్ వ్యాఖ్యల పై వాకిటి కౌంటర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో తాము పాల్గొనబోమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యల పై మంత్రి వాకిటి శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.మత్తు వదిలించుకోవడానికే మైదానంలోకి రమ్మంటున్నామని ఎద్దేవా చేశారు. మైదానంలోకి తాము రామంటూ కేటీఆర్ అంటుంటే ఏం చేయగలమని అన్నారు. 'మావి వేరే గేమ్స్, కేటీఆర్‌వి మరో రకమైన గేమ్స్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ వాళ్లు ఆడే గేమ్స్ పెట్టడం సాధ్యం కాదు కదా? అంటూ - మిగతా2లో

## కంచె చేను మేసినట్లుగా ఉంది





**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. - మిగతా2లో

## పోలీస్ శాఖ పై తీవ్ర నిర్లక్ష్యం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమం పై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పై మండిపడ్డారు. - మిగతా2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. - మిగతా2లో



## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు: కేటీఆర్ నిలదీత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్టవిరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇళ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి ప్రయత్నం జరుగుతోందని - మిగతా2లో

## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పై హరీశ్ రావు సంచలన ఆరోపణలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ - మిగతా2లో

## భద్రాచలంలో గవర్నర్ దంపతులు

-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు,గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు తొలిసారి వచ్చిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ప్రజా ప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు. బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ హెలీప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి గవర్నర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ఐటిడిఏ ఆధ్వర్యంలో భద్రాచలంలో - భద్రగిరి మార్ట్ ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. మార్ట్ లో విక్రయానికి ఉంచిన గిరిజన ఉత్పత్తుల గురించి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్‌లు గవర్నర్ కు వివరించారు. గిరిజన ఉత్పత్తులను పరిశీలించి, పలు ఉత్పత్తులను గవర్నర్ దంపతులు కొనుగోలు చేశారు.

## బిఆర్ఎస్ ఆడే పోటీలను నిర్వహించలేం

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ వాళ్లు ఆడే గేమ్స్ పెట్టడం సాధ్యం కాదు కదా అంటూ మంత్రి వాకిటి శ్రీహరి చురకలు అంటించారు. తాము ఫిట్ తెలంగాణ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. ఆరోగ్య తెలంగాణ ఉండాలని సీఎం ఆలోచన చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రజాప్రతినిధులు క్రీడలు ఆడడం వల్ల విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలకు డ్రగ్స్ వంటి ఆలోచనలు రాకుండా ఆటల వైపు మళ్లుతారని వాకిటి పేర్కొన్నారు. కాగా, నేటి నుంచి రెండ్రోజులపాటు జరిగే లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్-2026లో తమ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొనరంటూ ఎమ్మెల్యే కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా క్రీడా పోటీలు అవసరమా? అంటూ ప్రశ్నించారు. శాసనసభ సమయం వృథా చేయడం తగదని.. కనీసం ఇంకో 10 రోజులు సమావేశాలను కొనసాగించాలని అన్నారు. దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

## మూసీ ఒడ్డున భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్ల నిర్మాణం ఎందుకు: కేటీఆర్ నిలదీత

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కుంభకోణాలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణిలో మాట్లాడారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి బెదిరింపులు అలవాటుగా మారాయని, కానీ ఆయన బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయడానికి ఖజానాలో ఒక్క రూపాయి లేదని చెబుతున్న ముఖ్యమంత్రి, మూసీ ప్రాజెక్టు కోసం మాత్రం లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు.మూసీ ప్రాజెక్టు పేరుతో అక్రమాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అవినీతిని ప్రశ్నిస్తే, శివతాండవం చేస్తానని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరమని అన్నారు. ముఖ్యమంత్రి అహంకార పూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థ పై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. “అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?“ అని మండిపడ్డారు. తన ట్వీట్ల పై మంత్రి పొంగులేటి ‘మొరిగే కుక్కలు‘ అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. “నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి“ అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం

-మొదటిపేజీ తరువాయి

సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదంటే నిప్పులు చెరిగారు. జగదీశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారని తెలిపారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలపై బిజీగా ఉన్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్ కమ్ బ్జడెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది గ్రాంట్స్‌పై ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బ్జడెట్ బుక్ ఒకేలా కాపీ పెస్ట్ చేశారని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రెండు బుక్‌లు తయారుచేస్తే.. ప్రభుత్వం ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇది పొరపాటు కాదు నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే తప్పును సర్దుకొని సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఇదే విషయమై మాట్లాడతానని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

-మొదటిపేజీ తరువాయి

విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని పక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్-1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన పక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్-2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్-2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్-2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.

## బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చింది. కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ మాత్రమే కాకుండా ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై మా ప్రత్యేక నిఘా ఉంటుందని సజ్జన్నార్ హెచ్చరించారు. బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దు. మీ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా మా వాట్సాప్ నంబర్ 94906 16555 కు సమాచారం ఇవ్వండని శనివారం వీడియో షేర్ చేశారు. క్రికెట్ అభిమానులకు ఐపీఎస్-2026 పండుగ మొదలైంది. శనివారం రాత్రి 07:30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఐపీఎల్ 19వ సీజన్ మే 31 వరకు నిర్వహించనున్నారు. ఈ లీగ్‌లో మొత్తంగా 10 జట్లు తలపడనుండగా.. 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి. అయితే, ఐపీఎల్ అంటే గుర్తొచ్చే మరో విషయం బెట్టింగ్. ఈ సమయంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతుంటారు. అమయాక యువతను లక్ష్యంగా చేసుకుని కోట్లు దండుకుంటుంటారు. ఐపీఎల్ వేళ వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయి. ఈ సందర్భంగా యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బెట్టింగ్ వల్ల అప్పులు పెరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దాని జోలికి వెళ్లకుండా క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని యువతకు పిలుపునిచ్చారు.

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

-మొదటిపేజీ తరువాయి

విపక్ష సమాజ్‌వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయంసింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-ఢిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా ఢిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూకదాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటించారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 2027లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు.

## కంచె చేను మేసినట్లుగా ఉంది

-మొదటిపేజీ తరువాయి

నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్టక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు.

## పోలీస్ శాఖ పై తీవ్ర నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ నిదుల కేటాయింపు పై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# శ్రీరామ పట్టాభిషేకం వైభవంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 28

శనివారం భద్రాచలం లో నిర్వహించనున్న శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరు కానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పక్కా ప్రణాళికతో, ఎటువంటి లోపాలకు తావు లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సారపాకలో హెలిప్యాడ్ వద్ద గవర్నర్ స్వాగత ఏర్పాట్లు నుండి ప్రారంభించి, ఐటీసీ గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి, అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం, తదుపరి మిథిలా స్టేడియం లో మహా పట్టాభిషేక కార్యక్రమం, గిరి మార్ట్ ప్రారంభోత్సవం, తిరిగి ఐటీసీ గెస్ట్ హౌస్‌లో భోజన ఏర్పాట్లు వంటి అన్ని కార్యక్రమాలు సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమ ప్రదేశాల వద్ద పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు



లేకుండా కార్యక్రమాన్ని వీక్షించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం విజయవంతం కావడానికి ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అంకిత్ తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం వృత్తి నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం కల్పిస్తుంది

**జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మార్చ్ 28

జగిత్యాల అడ్వాన్సుడ్ టెక్నికల్ సెంటర్ ఏటిసి కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్య శిక్షణలో భాగంగా చెక్కపై రూపొందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చిత్రాన్ని ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి అందజేసిన జగిత్యాల ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్ రెడ్డి,సిబ్బంది మౌనిక. పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. నియోజకవర్గాల్లో నూతనంగా 35కోట్ల చొప్పున ఏటిసి, ఐటిఐ లను అప్గ్రేడ్ చేసి 65 కేంద్రాలను యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోసం స్కిల్ కోర్సులను అందించి ఉపాధి అవకాశాలను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.ఇటీవల జగిత్యాలలో ఏటీసీ కేంద్రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించడం జరిగింది అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 15 రోజుల కాల వ్యవధితో ఆరు బ్యాచ్ లను సర్టిఫికెట్ కోర్సులు ఏటిసి అందజేస్తుంది. యువత ఇట్టి అవకాశాలను ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు రహదారి ఇబ్బందులు లేకుండా మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 70 లక్షలతో సీసీ రోడ్డు సైతం



వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్కు ఎల్లారెడ్డి , ముప్పాళ్ళ రామచంద్రరావు , గట్టు సతీష్, సమీండ్ల శ్రీనివాస్, సురేందర్రావు, తిరుమలయ్య, శ్రీనివాస్, మల్లయ్య, కొలగని సత్యం, శరత్ రావు, భూమయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే తలమానికం శ్రీవనదుర్గా పెద్దమ్మ ఉత్సవాలు జాతర

**-ఐదురోజుల పాటు కన్నుల పండుగగా వేడుకలు...**
**-ముదిరాజ్ సోదరుల సమష్టి కృషికి నిదర్శనం**
**-ఆదివారంతో జాతర పరిసమాప్తం**

భిక్కనూరు మార్చి 28 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లాలోనే అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వెల్లువలా సాగే వేడుక ఏదైనా ఉందంటే అది “భిక్కనూరు పెద్దమ్మ జాతర”మాత్రమే.భక్తిభావం, సంస్కృతి,సంప్రదాయాల కలబోతగా జరిగే ఈ జాతర దినదినాభివృద్ధి చెందుతూ నేడు జిల్లా సరిహద్దులు దాటుతూ గుర్తింపు తెచ్చుకుంటుంది, ఐదు రోజుల పాటుసాగే ఈవేడుకలు భక్తులకు కన్నుల పండువను కలిగిస్తున్నాయి. ఆధ్యాత్మిక వైభవం – ఐదు రోజుల ఉత్సవాలు .పెద్దమ్మ తల్లి జాతర అంటేనే ఒక ప్రత్యేకమైన అనుభూతి. ఐదు రోజుల పాటు జరిగే ఈఉత్సవాల్లో ప్రతిరోజు పండగే. మొదటి రోజు నుండే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది.మహిళలు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనాలు ఎత్తుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించే దృశ్యం భక్తి పారవశ్యాన్ని కలిగిస్తుంది. అపురూప ఘట్టం లోక కళ్యాణం కోసం జరిగే అమ్మవారి వివాహ మహోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తారు. జనాలు ఆవేడుక చూస్తూ తమను తాము మరచిపోవడం ఎంతో అనుభూతిని ఇస్తుంది. జాతరలో అత్యంత కీలకమైన మరియు ఉద్వేగభరితమైన ఘట్టం ‘గావు’. ఈ సాంప్రదాయ వేడుకను చూసేందుకు చుట్టుపక్కల మండలాల ప్రజలు భారీగా తరలివస్తారు. పోతరాజుల నృత్యాలు చేస్తూ చేసే ఈ కార్యక్రమం చాలా రమనీయంగా సాగుతుంది. మన సంస్కృతికి అద్దం పట్టేలా రైతన్నలు తమ ఎడ్ల బండ్లను రంగురంగుల పూలతో,విద్యుత్ దీపాలతో అలంకరించి చేసే ప్రదర్శన జాతరకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ముదిరాజ్ సోదరుల అలుపెరగని కృషి. భిక్కనూరు పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో ఉంటుంది. ఈజాతర ఇంతటి ఘనవిజయం సాధించడంలో వారిపాత్ర అనన్యం,కులమతాలకు అతీతంగా అందరినీ ఏకం చేస్తూ,క్రమశిక్షణతో అంకితభావంతో ముదిరాజ్ పెద్దలు,యువకులు చేసే కృషి వల్లనే జాతర ఏటా మరింత వైభవంగా కొనసాగుతోంది.వారి సమష్టి నిర్ణయాలు,పారిశుద్ధ్యం భక్తుల సౌకర్యాల విషయంలో తీసుకునే శ్రద్ధ ఎంతో అభినందనీయం. కీ,,శే మిద్దె రామగౌడ్ పేరు గుర్తుకు రాగానే తెలంగాణ ప్రాంతవాసి ఆయన కథ వింటేనే సాంప్రదాయ పద్ధతులు పండగ విధానాలు గుర్తుకు వచ్చే విధానం వారి నేపుణ్యం ప్రపంచానికి చాటిన ఘనతవారికి, వారి శిష్య బృందం ఈ సాంప్రదాయాన్ని కొనసాగించటం చాలా గొప్ప విషయం. (రాజేశ్వర్ గౌడ్ బృందంచే ఒగ్గు కథ)



ప్రతిరోజు నిర్వహిస్తున్నారు, ఇలాంటి కార్యక్రమాలు కనుమరుగై పోతున్న ఈ కాలంలో నిర్వహించడం ఈ ప్రాంత ప్రజలకు ఉన్న ఆచార సాంప్రదాయాలకు నిదర్శనం, ఈ కార్యక్రమాన్ని భక్తులు అమ్మవారి కథను విని ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. భిక్కనూరు పెద్దమ్మ జాతర ఒక గ్రామానికో పరిమితమైనది కాదు.ఇది ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవ ప్రతీక. ప్రజల సహకారం,ముదిరాజ్ సోదరుల కృషి, భవిష్యత్తులో ఈజాతర దక్షిణ తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకగా విరాజిల్లడం ఖాయం.

# ధాన్యం అమ్మకాలలో రైతులు దళారులను ఆశ్రయించ వద్దు

**-రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొంటుంధి**
**-జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**
**-ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి ధర 2,389 ,సాధారణ రకానికి 2,369**
**-యాసంగి సీజన్ కు 4’45’466 మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించడమే లక్ష్యం**
**-ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**
**-అకాల ,వడగండ్ల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 మార్చి

యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు





లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4’45’466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు. రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు,



అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, ట్రాన్స్పోర్ట్ అధికారినీ శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# హిందుల పై జరుగుతున్న దాడి నిరసనగా నిర్మల స్వచ్ఛందంగా బంద్



నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మార్చి 28

నిర్మల్ జిల్లాలో రోజు రోజుకూ హిందువులపై పెరిగిపోతున్న దాడులకు, మరియు డాక్టర్ సంతోష్ రాజు పై జరిగిన దాడికి నిరసనగా ఎమ్మెల్యే, బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈరోజు నిర్మల్ బందుకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సంపూర్ణంగా కొనసాగుతున్న బంధు, స్వచ్ఛందంగా మూసి ఉంచిన విద్యా, వ్యాపార సంస్థలు, యధావిధిగా తిరుగుతున్న బస్సులు .

# అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

ఇల్లంతకుంట, మార్చి 28 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం, మరుసటి రోజు శ్రీరామ పట్టాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మామిడి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురోహితుడు రాజు శర్మ వేదమంత్రాల నడుమ శ్రీరామ పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టాభిషేక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి సహకరించిన దాతలను సర్పంచ్ మామిడి రాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మారుస్తా

**- నర్సంపల్లి సర్పంచ్ శైలజ శ్రీశైలం**

ఊర్కొండ మార్చి 28 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం నర్సంపల్లి గ్రామంలో అంతర్గత రహదాలను సిసి రోడ్లుగా మారుస్తానని గ్రామ సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం అన్నారు. శనివారం నర్సంపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామ,ని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , వార్డు సభ్యులు చెదురుపల్లి విజయ్ కుమార్ పులిమామిడి లక్ష్మి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీ రెడ్డి వెంకటరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పైళ్ళ గోపాల్ నాయకులు తిరుపతి రెడ్డి ,శేఖర్ రెడ్డి ,వెంకటరెడ్డి ,పవన్, రఘుమ రెడ్డి ముత్యాలు జంగయ్య లక్ష్మయ్య లింగారెడ్డి గ్రామ పెద్దలు నాయకులు పంచాయతీ రాజ్ ఏఈ మహేందర్ పంచాయతీ కార్యదర్శి నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - ఎమ్మెల్సీ

**-ఎల్. రమణకు పద్మశాలి సేవా సంఘం వినతి**



జగిత్యాల, మార్చి 28, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లా ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్సీ ఎల్. రమణను మారయపూర్వకంగా కలిసి, కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధితో పాటు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, చెత్త నిర్వహణ వంటి మౌలిక వసతుల లోపాలను వివరంగా తెలియజేశారు. ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని కోరగా, స్పందించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ సంబంధిత అధికారులతో చర్చించి అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టుల ను ఖండించశీడి

-ప్రజాస్వామ్య బద్దగా తమ హక్కులను అడుగుతె అరెస్ట్ చేస్తారా

-మహిళాలు అని చూడకుండా అర్ధరాత్రి అరెస్ట్ లెంటి

-బీఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట మార్చి 28 తెలంగాణ పత్రిక



ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 18 రోజుల నుండి సమ్మె చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపడానికి చలో హైదరాబాద్ వెళ్తుంటే మహిళలు అని చూడకుండా అర్ధరాత్రిలు ఇండ్లలోకి వెళ్లి ఆశాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న పారితోషకాలు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఆశాకు ఫిక్స్ డ్ గా 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీఆర్ టీయు అండగా ఉంటుందని చెప్పారు.

## కరేగాంలో గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 28 .

పోతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో స్థానిక సర్పంచ్ నరహరి సునీల్ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆవు గేదె జాతి మూడు నెలలు పైబడిన పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరహరి సునీల్ ఉప సర్పంచ్ సతీష్ పశు వైద్య సిబ్బంది సుదీర్ గౌడ్ అటెండర్లు లక్ష్మీ భూమేష్ భాస్కర్ సతీష్ గోపాల మిత్ర రియాజ్ పశుమిత్ర రాజేష్ పశు పెంపకం దారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి కమ్యూనిటి హాల్, గ్రంథాలయ బిల్డింగ్స్ కు స్థలం కేటాయించండి

తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన ఆదివాసీ సంఘంనాయకులు



మంగపేట, మార్చి 28( తెలంగాణ పత్రిక )

మంగపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న సర్వేనెం 20లో గల 10 గుంటల ప్రభుత్వ స్థలంలో ఆదివాసి కమ్యూనిటి హాల్, గ్రంథాలయ బిల్డింగ్స్ నిర్మించుటకు కేటాయించాలి అని తుడుం దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి పోడెం బాబు,రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు కబ్బాక లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు శనివారం మంగపేట తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి అయ్యారి యణయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సారయ్య, నాయకులు బాలయ్య, ఆదినారాయణ, నగేశ్, సుధాకర్, లక్ష్మీపతి, మోడెం సత్యం, సతీష్, స్వామి, నరేంద్ర, రాంబాబులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారుల ఇంటివద్దనే పంపిణీ

-మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాలతో వినూత్న ముందడుగు

భిక్కనూరు మార్చి 28 ( తెలంగాణ పత్రిక. )

భిక్కనూరు మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మండల నాయకులు తెలిపారు, సాధారణంగా చెక్కులు మంజూరైన తర్వాత లబ్ధిదారులు స్థానికనాయకుల వద్దకో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది అయితే అనారోగ్యంతో ఉన్న బాధితులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో నాయకులే బాధితుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేయాలని నిర్ణయించారు, ఈ క్రమంలో మండలంలోని గ్రామాలు తిప్పాపూర్,రామేశ్వర్ పల్లి, గ్రామాలకు వెళ్లి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న 6 కుటుంబాల లబ్ధిదారులు1, ప్రమోద్ రెడ్డి 60000/-, 2,తిరుపతి సిద్ధమ్మ 60000/-3, నాగర్తి రమేష్ రెడ్డి



56500/-4, బాపు రెడ్డి 18000/-5, కాశి గల్ల రాజు 16000/-6, దేవేందర్ రెడ్డి 16000/- బాధితుల ఇంటికెళ్లి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టి,పి,సి,సి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి భీమ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్,జిల్లా కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్, గ్రామ సర్పంచ్ లు కుంట లింగారెడ్డి, రాణి రాజు, ఉప సర్పంచ్ లు జీవన్, వినోద్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.



రాజకీయాలకు అతీతంగా, బాధితుల కష్టాన్ని గుర్తించి ఇంటి వద్దకే వచ్చి సాయం అందించడంపై గ్రామస్తులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "ఇలాంటి వినూత్న కార్యక్రమం చేపట్టడం వల్ల మాకు ఎంతో సమయం, శ్రమ ఆదా అయ్యాయి" అని లబ్ధిదారులు పేర్కొన్నారు. నాయకుల సేవా దృక్పథం పట్ల మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఎస్ఐఆర్--2026 శిక్షణ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు, సూపర్వైజర్లు, జీపీఓలకు శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ పాల్గొని ఎస్ఐఆర్--2026కు సంబంధించిన విధివిధానాలు, ఫీల్డ్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, ఓటరు జాబితాల సవరింపు ప్రక్రియ, డేటా సేకరణ విధానం, నిబంధనలు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ప్రతి బీఎల్ఓ తన పరిధిలో ఓటర్ల వివరాలను సరిగా నమోదు చేయాలని, ఎలాంటి



పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సూపర్వైజర్లు తమ పరిధిలోని బీఎల్ఓల పనితీరును పర్యవేక్షిస్తూ, సమయానికి పనులు పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్



శ్రీనివాస్, మండల గిర్దావర్ హాజరై శిక్షణలో పాల్గొన్న వారికి మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు సరైన సమాచారం అందేలా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని బీఎల్ఓలు, సూపర్వైజర్లు, జీపీఓలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెర్లపాలెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

-గ్రామాభివృద్ధికి మరో కీలక అడుగు

- రవాణా సౌకర్యాల మెరుగుదలకు శ్రీకారం

పాలకుర్తి/తొర్రూరు( తెలంగాణ పత్రిక)

గ్రామాభివృద్ధి దిశగా చర్లపాలెం గ్రామంలో మరో ముఖ్యమైన ముందడుగు పడింది. గ్రామంలోని పలు ప్రధాన వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటున్నామని చెప్పారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని, వర్షాకాలంలో తలెత్తే బురద సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, వృద్ధులు, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా ప్రయాణించే అవకాశాలు కలుగుతాయని తెలిపారు. అదేవిధంగా గ్రామ సౌందర్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల పనులు ప్రారంభం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మారపు



మహేందర్, ఉప సర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ బీరెల్లి మహేందర్ రెడ్డి, పెరటి యాకూబ్ రెడ్డి,అనుమాండ్ల నరేందర్ రెడ్డి, ఎక్కటి వాసురెడ్డి, ఎద్దు మహేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చీకటి అజయ్, అనుమండ్ల యాకుబ్ రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడలోని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కోసం ప్రారంభమైన ఎంపికలు



పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 18(తెలంగాణ పత్రిక. )

మహబూబాబాద్ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఉన్నటువంటి ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడలో ఉన్న పాఠశాల లో ఐదవ తరగతి అడ్మిషన్ ప్రక్రియ కోసం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ నందు, శనివారం రోజున బ్యాటరీ టెస్ట్ నిర్వహించుటకు, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకుడు



డి. దేశి రామ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి బ్యాటరీ టెస్ట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులో 10 మంది ములుగు జిల్లా, 5 వరంగల్ జిల్లా నుండి,15 మంది మహబూబాబాద్ జిల్లా నుండి ఈ పోటీలలో పాల్గోన్నారన్నారు. ఈ యొక్క బ్యాటరీ టెస్ట్ ప్రక్రియ ఈరోజు నుండి 30 వ




తారీకు వరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ యందు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాములు, జిసిడిఓ విజయ, స్పోర్ట్స్ ఆఫీసర్ సిహెచ్. కొమ్మాలు, పాఠశాల హెచ్ఎం ఎఫ్ఎసి. సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) మార్చ్ 28


శనివారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారికి అందిస్తున్న పోషకాహారం, భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమతుల ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు .చిన్నారులకు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గొప్ప దైవ భక్తుడు ఎమ్మెల్యే జిఎంఆర్





-పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయానికి 75 లక్షల భారీ విరాళం..
-నేటి వరకు సొంత నిధులతో 210 కు పైగా దేవాలయాల నిర్మాణం..
-ప్రతి ఒక్కరిలో భక్తి భావం , మతసామరస్యాన్ని పెంపొందించడమే మా లక్ష్యం ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం,మార్చ్ 28, తెలంగాణ పత్రిక

ఒక వైపు అభివృద్ధిలో మరో వైపు ఆధ్యాత్మికలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రతీకగా నిలుపుతూ నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా గుడి, మసీదు, చర్చి నిర్మిస్తే తన వంతు సహకారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. తాజాగా..పటాన్చెరు ఏపీఆర్ లో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ సీతా సమేత కోదండ రామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 75 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు 75 లక్షల రూపాయల విరాళానికి సంబంధించిన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మతాలు వేరైనా మనుషులందరూ ఒక్కటేనని.. మానవత్వం, ప్రేమ, శాంతి, మరియు సోదరభావం మతాల మూల సూత్రమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ధర్మాన్ని కాపాడుకుంటూ.. పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే గత 20 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 210 కి పైగా దేవాలయాలు, వందకు పైనా మసీదులు, ఆశిర్ఖానాలు, 30 కి పైగా చర్చిలు నిర్మించి పరమత సహనానికి ప్రతీకగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు.. దైవం పట్ల అచంచల విశ్వాసం, నిష్కామ కర్మ, మరియు క్రమశిక్షణతో కూడిన జీవనం ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంచుతాయని అన్నారు. కుల, మత, వర్గ విభేదాలను మర్చిపోయి, మానవుడిగా ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని అనుసరించడమే నిజమైన భక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న మధు, ప్రభాకర్, సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నృత్యాన్ని వేదిక ప్రభావితం చేస్తుంది: డా. మల్లాది సంప్రీతి

పటాన్చెరు నియోజకవర్గం, మార్చి 28, తెలంగాణ పత్రిక




నృత్యం కేవలం శారీరక కదలికల సమాహారం మాత్రమే కాకుండా, అది ప్రదర్శించే వేదికతో గాఢమైన సంబంధం కలిగి ఉంటుందని ప్రముఖ కళాకారిణి, పరిశోధకురాలు డాక్టర్ మల్లాది సంప్రీతి పేర్కొన్నారు. వేదిక యొక్క పరిమాణం, నిర్మాణం, అనుభవపూర్వక అమరికలు నృత్య ప్రదర్శనపై గణనీయమైన ప్రభావం చూపుతాయని ఆమె వివరించారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'అంతరిక్షంలోనా లేక వేదికపైనా? భారతీయ నర్తకుల ప్రదేశాల ప్రతిధ్వనులను అన్వేషించడం' అనే అంశంపై శనివారం నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆమె మాట్లాడారు. తన విస్తృత పరిశోధన ఆధారంగా, నృత్యం మరియు స్థలానికి మధ్య ఉన్న పరిణామాత్మక సంబంధాన్ని విశ్లేషించిన ఆమె, ప్రాదేశిక సందర్భాలు నర్తకుల శారీరక అభ్యాసాలను ఎలా ప్రభావితం చేస్తాయో వివరించారు. సంప్రదాయ వేదిక అవగాహనకు మించి, స్థలాన్ని ఒక సజీవ అనుభవంగా చూడాలని సూచించారు. వాస్తుపరమైన నిర్మాణాలు నృత్యానికి చట్టబద్ధతను కల్పించే శక్తులుగా పనిచేస్తాయని, చరిత్రలో నృత్యం మరియు వాస్తు రూపకల్పనల సమ్మేళనం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. నృత్యం భావనాత్మకంగా, సాహిత్యపరంగా మరియు జీవన ఆచరణలతో నిరంతరం మమేకమై ఉంటుందని తెలిపారు. ప్రొసీనియం వేదికల వల్ల దృశ్యమానత, హావభావాలు పునర్నిర్వచించబడినట్లే, సాంప్రదాయ సభలు కూడా కళాకారులను తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించాయని ఆమె చెప్పారు. డిజిటల్ యుగంలో అల్గారిథమ్స్, దృశ్య ఆకర్షణ, ప్లాట్‌ఫామ్ సౌందర్యం వంటి అంశాలు నృత్య ప్రదర్శనల ప్రాచుర్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని గమనించారు. ఈ కార్యక్రమాన్ని విభాగ సమన్వయకర్త డాక్టర్ వై. లలిత సింధూరి నిర్వహించగా, అధ్యాపకులు, విద్యార్థులు ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ (హైబ్రిడ్) విధానంలో పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

-రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం
-ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 28




దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు. పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

# రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మోడెం విద్యాసాగర్

-చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చెయ్యాలి!!




సర్వంపేట మార్చి 28 తెలంగాణ పత్రిక

తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచుల బాధలు వర్ణనాతీతమని సర్పంచుల సంఘం జెఎసి రాష్ట్ర కార్యదర్శి మోడెం విద్యాసాగర్ అన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని అన్నారు.పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన 1200 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని ఆవేదన వ్యక్తం చేశారు.. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, పెండింగ్ బిల్లులు విడుదల చేసేంతవరకు సర్పంచుల పోరాటం ఆగదని ఆయన తెలిపారు.

# ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,


పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-28( తెలంగాణ పత్రిక )



శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండల తహసిల్దార్ కార్యాలయం, కేజీబీవీ ను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ సకాలంలో జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి ఆన్ లైన్ దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కేజీబీవీ లో బాలికలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరికి మంచి విద్యా ప్రమాణాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. కేజీబీవీ రినోవేషన్ పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బి సి హాస్టల్ తనిఖీ చేసిన సర్పంచ్

-ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు దశల వారి వివరాల నమూనా ఫ్లెక్సీ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 28

దమ్మపేట గ్రామ శివారు కోర్టు ప్రక్కన గల బీసీ హాస్టల్ ను శనివారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు తనిఖీ చేసి పిల్లలు ఎంత మంది ఉంటున్నారని వివరాలు తెలుసుకొని, వాళ్ళకు ఉదయం అల్పాహారం ఏమి పెట్టారు అని, రాత్రి వేళ ఏ సమయాన్నికి ఆహారం అందిస్తున్నారు అని, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, మంచినీటి సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేవని వార్డెన్, హెల్పర్ లను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం తెలంగాణ ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబిదారులకు ఇచ్చే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం దశల వారీగా మెటీరియల్, మేస్త్రి, లేబర్ ఛార్జీలు, వివిధ వివరాలతో కూడిన ఫ్లెక్సీ నమునా ను దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ గుడిపాటి రాము సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 28)

దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జీ కం ఫస్ట్ క్లాసు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలలో అధ్యక్షుడిగా విజయం సాధించిన గొంది మురళి మోహన్ ను బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొంది మురళీ మోహన్ భార్య లాయర్ సంధ్యారాణి ఇరువురికి మరియు తోటి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు మిటాయిలు పంచి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, లాయర్ భవాని కృష్ణ యాదవ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు.





పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-28 ( తెలంగాణ పత్రిక )

సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హస్టల్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సంక్షేమ హాస్టల్స్ వార్డెన్ తప్పనిసరిగా పిల్లలు భోజనం చేసే సమయంలో, సాయంత్రం స్టడీ అవర్స్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్స్ లోనే వార్డెన్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మార్చి నెలాఖరు లోపు హాస్టల్స్ కు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు స్టడీ అవర్స్ జరగాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 23 చివరి తేదీ వరకు మిగిలిన తరగతి పిల్లలకు కూడా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఏసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, హాస్టల్ వార్డెన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్‌పేట్ మోడల్ స్కూల్‌లో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'

ఇల్లంతకుంట, మార్చి 28 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట్ మోడల్ స్కూల్‌లో శనివారం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలోని అన్ని భాషలకు సమాన ప్రాధాన్యత కల్పించడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. ఒక ప్రాంత ప్రజలు మరో ప్రాంత భాషను నేర్చుకోవడం పట్ల ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు అంజిరెడ్డి, సరిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న మెచ్చా

దురుదపాడు.తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 28



ఈరోజు దురుదపాడు గ్రామంలో ఘనంగా జరుగుతున్న అంకమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు , ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మెచ్చా ని శాలువాతో సత్కరించి తీర్ధ, ప్రసాదాలు అందజేసినారు. వారి వెంట ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆర్‌డబీ శాఖ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-28 ( తెలంగాణ పత్రిక )





ఆర్‌డబీ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్‌డబీ శాఖ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి కాటారం పరిధిలో జరుగుతున్న రొడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. లింగాపూర్ రొడ్డు సంబంధించి విస్తరణ పనులు, మీడియన్, పైప లైన్ పనులు చేయాలని అన్నారు. రొడ్డు విస్తరణ పనులు సంబంధించి విద్యుత్ పోల్స్ తరలింపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి లో నిర్మించిన ఆర్‌డబీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, సంబంధిత వివరాలను ఎంబీ రికార్డులలో నమోదు చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మానేరు నది పై చేపట్టిన బ్రిడ్జి టెండర్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లు నిర్మించే సమయంలో త్రాగు నీటి పైప్ లైన్ పనులకు డ్యామేజి జరుగకుండా చూడాలన్నారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. కునారం ఆర్‌ఓబి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి చేశామని, అక్కడ ఇండ్ల, ఇతర నిర్మాణాల కూల్చివేత పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన అనుమతులు త్వరగా సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, డీఈలు, ఏఈలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 12 బెంచీలు ఏర్పాటు.
-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 28





కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ?రాజీ మార్గమే రాజమార్గము అని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు స్నేహపూర్వక వాతావరణం లో తమ కేసులను పరిష్కరించుకొనుటకు సువర్ణ అవకాశమని తెలిపారు.సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మైంటెనెన్సు కేసులు, బ్యాంక్ రికవరీ మోటార్ వాహన ప్రమాద బీమా కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారమైతే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, దీనివల్ల సమయం డబ్బు రెండూ ఆదా అవుతాయని వివరించారు. ఇక్కడ కేసు పరిష్కారం కావడం వల్ల ఇరు పక్షాల మధ్య శత్రుత్వం పోయి సఖ్యత పెరుగుతుందని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కక్షిదారులకు పులిహోర మంచినీళ్లు సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరితా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత,బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బంది,బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు బకాయిలు చెల్లించేందుకు మూడు నెలలు గడువు పొడిగింపు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి- 28 ( తెలంగాణ పత్రిక )



Default Millers details from KMS 2014 to KMS 2023-24

| S.No | Particulars | Rice | Paddy | Amount |
|---|---|---|---|---|
| 1 | Defaulted (143 Mills) | 137170.663 | 204700.841 | 4959043070 |
| 2 | Recovered Rice (95 Mills) | 80032.501 | 119451.494 | 2777615915 |
| 3 | Balance (48 Mills) | 57138.162 | 85249.347 | 2181427154 |
| 1 | No of Mills Case filed | 1) Maruthi Inds, Kuchirajpalli<br>2) sri venkata sai inds, kuchirajpalli<br>3) sri laxmiprasanna inds, gaddalapalli<br>4) sai mahalaxmi inds, Katnapalli<br>5) Padmavathi Inds, Julapalli<br>6) Bhagyalaxmi allur<br>7) Veeranjaneya Ramagundam<br>8) Vijayasri inds, peddapalli | | |

డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు బకాయిలు చెల్లించేందుకు మూడు నెలలు గడువు ప్రభుత్వం పొడగించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2014-15 నుండి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2023-24 వరకు (రబీ 2022-23 సీజన్‌కు సంబంధించిన మినహా) బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లు, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం 90 రోజుల లోపు ఎఫ్.ఆర్.కే సన్న బియ్యం లేదా నగదు రూపంలో బకాయి పరిమాణానికి సమానమైన మొత్తాన్ని 125% తో పాటు 12% వడ్డీతో చెల్లించాలనే ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ గడువు ముగిసిన నేపథ్యంలో, ప్రభుత్వం విషయాన్ని పునఃపరిశీలించి బకాయిల వసూలును వేగవంతం చేయడం, అలాగే తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ప్రయోజనాలను పరిరక్షించడం కోసం గతంలో ఇచ్చిన గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ మార్చి 25 న ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఎఫ్ ఆర్ కే సన్నబియ్యం లేదా నగదు రూపంలో బకాయిలను గడువులోపు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ వెసులుబాటును డిఫాల్ట్ రైస్ మిల్లర్లు సద్వినియోగం చేసుకొని, తమ బకాయిలను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్‌కు గడువు లోపల చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

-జిల్లాలో 1655 కె ఎల్ ఇంధన నిల్వలు సిద్ధం:
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి మార్చి 28 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో పెట్రోల్ , (యం ఎస్ డీజిల్ (హెచ్ ఎస్ డీ) నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందన్నారు.జిల్లాలో మొత్తం 108 పెట్రోల్ బంకులు ఉండగా, రోజువారీ సగటు విక్రయాలు 255 కిలోలీటర్లు నమోదవుతున్నాయని తెలిపారు. ఇందులో పెట్రోల్ 82 కే ఎల్ , డీజిల్ 173 కే ఎల్ గా ఉన్నాయి. గడిచిన రోజున 240 కే ఎల్ ఇంధనం విక్రయించబడగా, ఇందులో పెట్రోల్ 78 కే ఎల్ డీజిల్ 162 కే ఎల్ గా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1655 కే ఎల్ ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇందులో పెట్రోల్ 624 కే ఎల్ డీజిల్ 1031 కే ఎల్ గా ఉన్నాయని తెలిపారు. అన్ని ఆయిల్ కంపెనీలు (ఐఓసీఎల్ , హెచ్ పీ సీ ఎల్ , బీపీసీ ఎల్ ) ద్వారా సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

-నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 28 తెలంగాణ పత్రిక.

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు శనివారం నాడు తిరుమల లో స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనేగౌని నరసింహ గౌడ్,శంకర్ గౌడ్,శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు తిప్పన

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 28:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం మరియు మిర్యాలగూడ టౌన్ లలో ముత్తిరెడ్డికుంట, హానుమాన్ పేట లలో ఇటీవల మరణించిన పలువురు ప్రముఖుల పెద్ద కర్మ దశదిన కర్మ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయసింహా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అవంతిపురం గ్రామానికి చెందిన బొప్పన రత్నగిరి రావు పెద్ద కర్మ కార్యక్రమాల్లో పాల్గొని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హానుమాన్ పేట 22వ మాజీ



కౌన్సిలర్ చిలుకూరి శ్యాం తల్లి చిలుకూరి యశోద ఇటివలే మరణించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముత్తిరెడ్డి కుంట సిరసనగండ్ల ఈశ్వర చారి మాతృమూర్తి దశదిన కర్మకు హాజరై, ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో ఈశ్వర చారి కుటుంబానికి



మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలతో పాటు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, పద్మశెట్టి కోటేశ్వర రావు, యర్రమళ్ళ దినేష్, వింజం శ్రీధర్, చిలుకూరి రమాదేవి, పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మతంలోనికి మార్పిడి అయిన దళితులను ఎస్సీ , ఎస్టీలను... ఎస్సీ ఎస్టీలుగానే గుర్తించాలి

-సుప్రీం కోర్టు తీర్పును పున: పరిశీలించాలి
-సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గోపన్న

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం మార్చి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ, ఎస్టీ హక్కులు వర్తించవని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే పున: పరిశీలించాలని, సీపీఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గోపన్న డిమాండ్ చేశారు. మత మార్పిడి కారణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడిన స్థితి మారదని, కానీ హక్కులను మాత్రం కోల్పోవల్సి రావడం దురదృష్టకరమని, సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ భావిస్తోంది. ఈ తీర్పు వల్ల అణగారిన వర్గాలపై మరింత వివక్ష పెరుగుతుందని పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తుంది. ప్రస్తుత సమాజంలో కుల ఆధారిత వివక్ష ఇంకా కొనసాగుతుండగా, అలాంటి వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైనది. ఇది మనువాద ఆలోచనలకు మద్దతు ఇచ్చే విధంగా ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం సంబంధిత సంస్థలు, ఈ అంశాన్ని లోతుగా పునరాలోచించి బాధిత వర్గాలకు న్యాయం జరిగేలా చట్ట పరమైన మార్పులు తీసుకురావాలని, సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కోరుతోంది. అలాగే అన్ని ప్రజాసంఘాలు, పార్టీలు, ప్రజాస్వామిక



శక్తులు ఈ అన్యాయానికి వ్యతరేకంగా, ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిస్తుందని, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గోపన్న పిలుపునిచ్చారు.

# వాడివేడిగా మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం

-2026-27 కు అంచనా బడ్జెట్ రూ, 74,76,14 కోట్లు
-మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 28,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ అధ్యక్షతన శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ బడ్జెట్ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారిని అనిత 2026-27 కు సంబంధించిన అంచనా బడ్జెట్ కౌన్సిల్ లో ప్రవేశ పెట్టారు. బీజేపీ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ పలువిషయాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మేయర్ ధర్ని మధుకర్ కలుగ జేసుకొని బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. దీంతో సమావేశం సజావుగా కొనసాగింది. అనంతరం బిఆర్ఎస్, బీజేపీ సభ్యులకు ఒక్కొక్కరికి మాత్రమే అవకాశం కల్పించడంతో వారు అసహనం వ్యక్తం చేశారు. కాగా మెజార్టీ సభ్యులు బడ్జెట్ ముసాయిదా తీర్మాణాన్ని ఆమోదించారు. ఒకవైపు బడ్జెట్ తీర్మాణాన్ని



ఏమోదిస్తూనే మరోవైపు అధికార పార్టీ సభ్యులు సమస్యలను పరిష్కరించలంటూ ప్రస్తావించరు. అధికార పార్టీ సభ్యులు సైతం సమావేశంలో ఆలా ప్రవర్తించడం పై మేయర్ ధర్ని మధుకర్ అసహనం వ్యక్తం చేస్తూనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పి. చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి కర్పొరేటర్ తమ తమ డివిజన్ లలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా పర్యటించలన్నారు. డివిజన్ లో త్రాగునిరు, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీల మరమ్మత్తులు తదితర వాటిపై దృష్టి సారించలన్నారు. అప్పుడే మనకు ప్రజల మద్దతు దొరుకుతుందన్నారు. ఇంటి పన్నులు, నల్ల పన్నులు వసూలు చేయాలన్న డివిజన్ లో కనీస మౌలిక




వసతులు మెరుగు పర్చాలని పేర్కొన్నారు. మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టడం అంటే నగర అభివృద్ధి కి బాటలు వేయడం అని, సుందరికరణంగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసమేనని తెలిపారు. ప్రజలు మనపై నమ్మకం తో ఎన్నుకున్నందుకు ప్రజలకు సమస్యలు కనపడకుండా పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని 60 డివిజన్ ల అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-ఎమ్మెల్సీ ఎల్. రమణకు పద్మశాలి సేవా సంఘం వినతి

జగిత్యాల, మార్చి 28, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లా ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్సీ ఎల్. రమణను మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధితో పాటు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, చెత్త నిర్వహణ వంటి మౌలిక వసతుల లోపాలను వివరంగా తెలియజేశారు. ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.



సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని కోరగా, స్పందించిన ఎమ్మెల్సీ ఎల్. రమణ సంబంధిత అధికారులతో చర్చించి అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం



అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు భోగ నాగ భూషణం, ఉపాధ్యక్షులు కోమాకుల రమేష్, ప్రధాన కార్యదర్శి మ్యానపురి రవి, సహాయ కార్యదర్శి కట్ల గంగాధర్, క్యాషియర్ తాటిపాముల శ్రవణ్ కుమార్, రంజిత్ కుమార్, గంగాధర్, పుష్పలత పాల్గొన్నారు.

# పంచె కట్టే కార్యక్రమానికి హాజరైన నర్సం పేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్

నల్లబెల్లి మార్చి 28 తెలంగాణ పత్రిక

నల్ల బెల్లి మండలం రుద్ర గూడెం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొరాల ప్రతాప్ రెడ్డి కుమార్తె చెలమల్ల సుష్మిత కుమారుడు చెలమల్ల సృజన్ రెడ్డి పంచ కట్టు (ధోతి కట్టుట) కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన నర్సంపేట్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోత్ సారంగపాణి, ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి కోటి లింగ చారి, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్య, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ దేవా, గ్రామ ఉప సర్పంచ్ ఈర్ల నాగ రాజు, తౌటీ రెడ్డి రాజిరెడ్డి, ఇంగిలి రవి, ఉడుత సదానందం, భూక్యా భీముడు, గంగారపు వినయ్, టెంకురాల రాజేశ్వర్ రావు, పాటు



గ్రామ పార్టీ ముఖ్య నాయకులు ఆశీర్వదించారు.

# పాకాల వాగుకు నీటిని విడుదల చేయాలి

-పంట పొలాలకు నీరందక ఎండిపోతున్న వరి, మొక్కజొన్న. దుఃఖసాగరం లో రైతన్నలు.
-త్వరితగతిన నీరు విడుదల చేయాలని రైతన్నల వేడుకోలు.
-తక్షణమే స్పందించి ప్రభుత్వ ఉన్నత అధికారులతో సంభాషించిన మాజీ ఎంపీ మాలోత్ కవిత.

పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం మార్చి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల పరిధిలోని గోవిందాపురం, లక్ష్మీపురం, దుబ్బగూడెం, కట్టుగూడెం, రెడ్యాల గ్రామాల్లో పాకాల వాగు పరివాహక ప్రాంతాల్లో సాగు నీరు లేక, పంటలు ఎండిపోతున్న తరుణంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతూ. ఆవేదన వ్యక్తం చేస్తూ.. మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత వద్ద, రైతులు వారి సమస్యలు విన్నవించుకోగా తక్షణమే స్పందించి, అధికారులతో చరవాణిలో భేటీ అయ్యి వెంటనే నీటిని విడుదల చేయాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులను మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత కోరారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వ ఉన్నతాధికారులు విడుతలవారీగా నీటిని పాకాల వాగు కు విడుదల చేయుటకు ఎట్టకేలకు సుముఖతను వ్యక్తం చేశారు.

# ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్

-మార్చడానికి గద్దె నిర్మించి ఆదమార్చిన అధికారులు..

వీణవంక ప్రతినిధి, మార్చి 28 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రం లో కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారి పక్కన, యూనియన్ బ్యాంక్ ముందు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బ్యాంక్ కస్టమర్లకు ప్రమాదకరంగా మారింది. రోడ్డు వెడల్పులో భాగంగా ట్రాన్స్ఫార్మర్ ను మరోచోటికి మార్చడానికి, పాత ట్రాన్స్ఫార్మర్ వెనుక కొంత దూరంలో గద్దె నిర్మాణం చేపట్టి నెలలు కావస్తున్న విద్యుత్ అధికారులు కాలక్షేపం చేస్తూ, వినియోగదారులకు విఘాతం కల్పిస్తున్నారు. కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారి వెంట, నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు జరపడం, యూనియన్ బ్యాంక్ ముందు బ్యాంకు వినియోగదారులు, గ్యాస్ వినియోగదారులు వందల సంఖ్యలో వాహనాలను ట్రాన్స్ఫార్మర్ ముందు, ప్రక్కన నిలిపి ఉంచడం, ట్రాన్స్ఫార్మర్ పక్కనుండి బ్యాంకులోకి వినియోదారులు వెళ్లడం రావడం సాగుతున్న సందర్భంలో, ఏదైనా జరగకూడని సంఘటన జరిగినట్లయితే విద్యుత్ శాఖ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కనీసం ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. బ్యాంకుకు ఎక్కువగా పెన్షన్ కోసం నెలలకు వృద్ధులు, వికలాంగులు రావడం జరుగుతుందని, నడవలేని పరిస్థితిలో ట్రాన్స్ఫార్మర్ ఉన్న గద్దెను తాకినట్లయితే, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కుకు గురి అయితే బాధ్యత ఎవరిదని, బ్యాంక్ వినియోగదారులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ఇప్పటికైనా మేల్కొని, విద్యుత్ కాంట్రాక్టర్ సహాయంతో వెంటనే నూతనంగా నిర్మించిన గద్దె పైకి ట్రాన్స్ఫార్మర్ అమర్చి, ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని యూనియన్ బ్యాంక్ వినియోగదారులు, హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# కుటుంబ కలహాలతో రెండేళ్ల కుమారుడి తో కలిసి గోదావరి నదిలో దూకిన మహిళ

తల్లీ,కొడుకు లను కాపాడిన స్థానిక యువకులు డిడిఆర్ఎఫ్ బృందం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 28




పాల్వంచ మంచికంటి నగర్ కు చెందిన స్వరూప అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం మధ్యాహ్నం సమయంలో తన రెండేళ్ల కుమారుడితో ఆత్మహత్య చేసుకోవడానికి భద్రాచలం బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకింది. అదే సమయంలో అక్కడ ఉన్న బోటు నడిపే వ్యక్తి ప్రసాద్,చేపలు పట్టడానికి వెళ్ళిన ఇద్దరు యువకులు,డిడిఆర్ఎఫ్ బృందం మహిళ గోదావరి నదిలో దూకడాన్ని గమనించి వెంటనే స్పందించి అట్టి మహిళను,ఆమె రెండేళ్ల కుమారుడిని కాపాడారు.వెంటనే అంబులెన్స్ లో ఇరువురిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు వారిరువురికి చికిత్సను అందించి ప్రాణాపాయస్థితి నుంచి కాపాడటం జరిగింది.తక్షణమే స్పందించి తల్లీ,కొడుకు ప్రాణాలను కాపాడిన బోటు ప్రసాద్,డిడిఆర్ఎఫ్ బృందం సభ్యులు ఇద్దరు స్థానిక యువకులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ సబ్ ప్లాన్ కు చట్ట బద్ధత కల్పించాలి.. లింగంగౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 28:(తెలంగాణ పత్రిక):-

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాలలోనే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తు రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా తాము అధికారంలోకి రాగానే మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ చట్టం చేస్తామని, ప్రతి ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించి ఐదు సంవత్సరాలకు గాను లక్ష కోట్లు బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారని కానీ అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. బీసీ సంక్షేమానికి మొదటి సంవత్సరం 9,200 కోట్లు,రెండవ సంవత్సరం 11,405 కోట్లు,ప్రస్తుత బడ్జెట్లో 12,511కోట్లు కేటాయించారు, 60శాతం జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్లో 3.8% మాత్రమే నిధులు కేటాయించి ఇందులో ఖర్చు చేసింది కేవలం ఒక్క శాతం లోపు మాత్రమే, బీసీ, ఎంబీసీ, సంచల జాతుల ఫెడరేషన్, బీసీ కులాల ఫెడరేషన్ లకు అడపదడపా నిధులు కేటాయించిన వాటిని ఖర్చు చేయకుండా బీసీ కులాల అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగడం లేదు బీసీ కులవృత్తుల ఆధునికరణ కోసం స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక బీసీ యువజన పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్, బీసీ యువజన నాయకులు సత్య, ప్రకాష్ నాయుడు, పజ్జూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన

-చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్





నర్సంపేట మార్చి 28 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మాదన్నపేటలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ స్థానిక వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ.మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు సౌకర్యం,వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో పాటు ఇంద్రమ్మ చీరల పంపిణీతో మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు .శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి రెడ్డి సహకారంతో అవసరం ఉన్న చోట మహిళా సమాఖ్య భవనాలను నిర్మిస్తామని వారు అన్నారు.నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తామని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ని సన్మానించిన స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు 1వ వార్డు మహిళలు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న శ్రీనివాస్,పొన్నాల మనీషా ప్రకాష్,వేల్పుల శ్రీలత,సి ఎ దుడేల శ్రీను, బండి స్వరూప, వివో అధ్యక్షురాలు అలం అరుణ,ములుగూరి మమతా,మున్సిపల్ అధికారులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,1వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్ సిఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడి గా మహమ్మద్ ఆరిఫ్ అలీ నియామకం

నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్.

గోదావరిఖని మార్చి 28(తెలంగాణ పత్రిక ప్రతినిధి )



హెచ్ఆర్ సిఐ సంస్థలో కీలక పదవి నియామకం చోటుచేసుకుంది. సంస్థ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అమృత వీర ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్, మహమ్మద్ ఆరిఫ్ అలీని జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆరిఫ్ అలీకి సూచించారు. సంస్థ లక్ష్యాలు, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఆరిఫ్ అలీ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సంస్థ చేపట్టే కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో HRCI పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్,బోగే లింగమూర్తి, మహమ్మద్ ఆరీఫ్ అల్లి,జె శాంత, సత్యం,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహంచిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 28





సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో ఈ శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షించి, ఉద్యోగులకు సంబంధించిన టెర్మినల్ బెనెఫిట్స్ చెల్లింపులను సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబంధించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఎ కే.వరప్రసాద రావు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# నాట్లు ముందు రైతు బంధు ఇచ్చిన బిఆర్ఎస్... ఎన్నికలు వచ్చినప్పుడే రైతుబంధు ఇస్తున్న కాంగ్రెస్

-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

పెద్దగూడూరు/కొత్తగూడ/ గంగారం మార్చి 28.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ని గాంధీనగర్లో, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా రైతు సంక్షేమం, బడ్జెట్ కేటాయింపులపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు మేనిఫెస్టోలో, పోస్టర్లలో ఏవైతే హామీలు ఇచ్చారో.. వాటిని ఇప్పుడు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన బాధ్యత మీపై ఉంది. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నది నిరంతరం బి.ఆర్.ఎస్ పార్టీని విమర్శించడం కోసం కాదు, మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం అని గుర్తుంచుకోవాలి. కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులకు, బలహీన వర్గాల రైతులకు అధికారికంగా సర్వే చేసి, లాంగిట్యూడ్, లాటిట్యూడ్ పద్ధతిలో పట్టాలు ఇచ్చాం. కొత్తగూడ, గంగారం మండలలా లో గిరిజన రైతులకు పట్టాలిచ్చాం. ఖజానాలో ఎస్టీ, ఎస్డిఎఫ్. నిధులు మూలుగుతున్నా! మంత్రి సీతక్క ఇప్పటివరకు ఎందుకు సమీక్ష నిర్వహించలేదు?. రైతులతో కరెంటు డీడీలు కట్టించుకోకుండా, వెంటనే ఉచితంగా కరెంటు లైన్లు మంజూరు చేయాలని, బడ్జెట్లో దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో గిరిజన రైతుల సమస్యలపై స్పష్టమైన ప్రతిపాదనలు చేయాలి. ఇప్పుడు జరగబోయే ఈ బడ్జెట్ సమావేశాల్లో గిరిజన రైతులకు ఉచిత విద్యుత్. సాగు నీటి నిధులపై నిర్ణయం తీసుకోకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమీ చేయలేదని స్పష్టమవుతుంది. ఈ సమావేశాల్లోనే సాగు భూములకు నిధులు కేటాయించి అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాంమని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ని పునర్విభజన జరిగిందని, వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ఉమ్మడి కొత్తగూడ మండలాలను వారి నియోజకవర్గంలో కలుపుకున్నారు. ప్రజలు అసంపూర్తిగా ఉన్నారని, ప్రజల ఇష్టానుసారం ప్రకారమే నియోజకవర్గంలో కలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ, గజ్జి కొమురెల్లి. రమేష్ నాయక్, కిషన్ నాయక్, కాసర్ల సాంబయ్య, దూదిమెట్ల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట సహకార సంఘం లో మహాజన సభ

-హాజరైన నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 28




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం రోజు మహాజనసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు ఎంతో తోడ్పాటు అందజేస్తుందని, దీనివల్ల అనేక లాభాలు చేకూరుతాయని రైతులు పంట మార్పిడి చేసుకుంటే బాగుంటుందని వరి కాకుండా పామాయిల్ తో పాటు ఇతర పంటలు వేసుకుంటే లాభాలు ఉంటాయని ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని వ్యవసాయానికి పాడి చాలా ముఖ్యమని వరి వేయటం వల్ల కోతుల బెడద తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతులకు పంట మార్పిడి వల్ల లాభాలు పొందుతారని సూచించారు ప్రభుత్వాలు కూడా పామాయిల్ లాంటి పెంపకానికి సబ్సిడీలు ఇస్తున్నట్టు తెలిపారు కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క లావాదేవీలను చదివి వినిపించారు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యవసాయ సంఘం ద్వారా నుండి వడ్ల కొనుగోలు చేయాలని తీర్మానం చేయించారు, ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సంఘ ఇన్చార్జి, బోనోతు రాములు మాజీఉపాధ్యక్షులు రామాంజనేయులు, మాజీడైరెక్టర్లు, రాజ్వీర్ సంఘ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత టీచర్లపైనే ఉంది

-సీతారాంపురం సర్పంచ్ బస్వ ఏలేంద్ర

దేవరుప్పుల,మార్చి 28 (తెలంగాణ పత్రిక):




అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను తీర్చి దివ్య బాధ్యత టీచర్ల పైనే ఉందని సీతారాంపురం గ్రామ సర్పంచ్ బస్వ ఏలేంద్ర అన్నారు. ఈ సి-ఈసీ డే, ఆరోగ్య దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టి బుడిబుడి అడుగులు వేయడంతోనే పాఠశాల అనే పేరుతో మొదటగా అంగన్వాడి కేంద్రానికి వెళ్తున్నారన్నారు. చిన్నారులను క్రమశిక్షణతో తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉందన్నారు. చిన్నారులకు ఆటపాటలతో చక్కటి విద్యను అందించాలని ఆమె కోరారు. అదేవిధంగా గర్భిణి, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదల కోసం తల్లికి పోషక విలువలు కూడిన ఆహారం అందించాలని, బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగిస్తే బిడ్డ ఆరోగ్యం, మానసిక స్థితి, ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూరాకుల కుమార్, పాఠశాల హెడ్మాస్టర్ పద్మ, అంగన్వాడి టీచర్లు పానుగంటి అన్నపూర్ణ, పెండెం సువర్ణ, పైండ్ల యాకమ్మ, వార్డు సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 3న కొత్తగూడ మండల కేంద్రంలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయండి

-అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 28. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున స్థానిక కొత్తగూడ మండలం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ.. కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. సామ్రాజ్యవాద పాశ్చయిత విష సంస్కృతి ని వ్యతిరేకిస్తూ ప్రజా కలలు ప్రజా సాహిత్యం వర్ధిల్లాలని కోరుతూ, వినూత్న విప్లవ కళారూపాలతో ప్రజలను చైతన్యం చేస్తూ, మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరీ వసంత మేఘ గర్జన, వీర శ్రీకాకుళ విప్లవ పోరాటాలను గానం చేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ కాలంలో క్రియాశీలకంగా పాల్గొని, రాష్ట్రం సిద్ధించే వరకు ఆట పాటలతో ప్రజల్ని ఆలరించి ఉద్యమాలు చేసిన అరుణోదయ సాంస్కృతి సమాఖ్య, ఏప్రిల్ 3న కొత్తగూడ మండలంలోని స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ కృష్ణ స్మారక భవనంలో, మహబూబాబాద్ జిల్లా7వ మహాసభను నిర్వహిస్తుంది. కావున కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పార్టీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు తొలెం నిర్మల, రమ, లక్ష్మి, స్వప్న, రమ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి , మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంమద్నూర్ మండలం పరిధిలోని శివారులో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి, గ్రౌండింగ్ నిర్మాణ తీరు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కలిగిన ఉత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా స్కూల్ నిర్మాణం చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ అధికారి అశోక్, డీఈఓ రాజు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు ఈ తనిఖీలో పాల్గొన్నారు.



# వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

-బిజెపి నాయకుడు కోనేరు శశాంక్ డిమాండ్.

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 28.

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూరు, కోటగిరి, పొతంగల్ మండలాలలో వరి కోతలు ప్రారంభం కావడంతో గ్రామాలలో విస్తృత పర్యటన బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి కోనేరు శశాంక్ మండల నాయకులతో కలిసి చేపట్టారు.రైతులు పండించిన వరి ధాన్యా కుప్పల దగ్గరకు వెళ్లి రైతులతో మాట్లాడి వరి ధరలు కింటాకు ఏ విధంగా అమ్మకాలు జరుగుతున్నాయని రైతులకు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వము కొనుగోలు కేంద్రాన్ని (గవర్నమెంట్ కాంటాను) ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరలకు వరి ధాన్యాన్ని విక్రయించి తీవ్రంగా నష్టపోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ఒక్క క్వింటాకు 3 వందల నుంచి 4వందల రూపాయల వరకు నష్టపోతున్నారనీ తెలిపారు.రైతుల గోషను గమనించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ గారు డిమాండ్ చేశారు. లేనియెడల రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, బీజేపీ కోటగిరి రుద్రుర్ మండల అధ్యక్షులు ఏముల నవీన్ ఆలపాటి హరికృష్ణ నియోజకవర్గ సీనియర్ నాయకులు మార్కెలి ప్రకాష్ పటేల్, వడ్లసాయినాథ్, గుంజరి జగదీష్, కమ్మరి శివశంకర్, మామిడి శ్రీనివాస్,సాయిలు, సీనియర్ నాయకులు జీలకర్ర విజయ్, గణేష్ పటేల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గుడ్డును తూకం వేసి బరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి , మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంమద్నూర్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్‌లోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ముఖ్యంగా గుడ్ల పరిమాణం, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, స్వయంగా గుడ్లను తూకం వేసి వాటి బరువును పరిశీలించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా గుడ్ల బరువు ఉందో లేదో తనిఖీ చేస్తూ, తక్కువ బరువుతో సరఫరా అవుతున్నాయా అన్న అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కువ బరువుతో గుడ్లు సరఫరా అయితే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సరఫరాలో నాణ్యత లోపాలు ఉంటే గుత్తేదారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం, వసతులపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, విద్యార్థులకు పోషకాహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్కూల్ లో శుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఈవోరాజు, డిసిఒరామ్మోహన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# సౌత్ క్యాంపస్ లో విద్యార్థులకు వ్యాస రచన,పోస్టర్ తయారీ పోటీలు

కామారెడ్డి ,మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సౌత్ క్యాంపస్ లోని నేషనల్ సర్వీస్ స్కీమ్ , రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు వ్యాస రచన మరియు పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఎయిడ్స్ వ్యాప్తి,జాగ్రత్తలు అవగాహనపై వ్యాసాలు రాయడంతో పాటు, ఆరోగ్య అవగాహన, హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, యువత పాత్ర వంటి విషయాలపై ఆకర్షణీయమైన పోస్టర్లను రూపొందించారు. పోటీలను విశ్వవిద్యాలయ అధ్యాపకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి మూల్యాంకనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడం తో పాటు, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎన్ఎస్ఎస్ప్రోగ్రామ్ అధికారులు డా. హరిత లక్కరాజు,డా. అంజయ్య బందెల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత విద్యార్థులు పాల్గొన్నారు.



# భిక్కనూరు గాంధీ చౌక్ లో భక్తి భావాలతో మైక్ సెట్ ఏర్పాటు

-ఆధ్యాత్మిక బాటలో యువత హనుమాన్ చాలీసా పారాయణంతో పులకరిస్తున్న గ్రామం.

భిక్కనూరు మార్చి 28 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గ్రామ యువత సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది, గ్రామంలోని ప్రతి వాడలో ముఖ్యంగా అంజనేయ స్వామి దేవాలయాల వద్ద మైక్ సెట్ లను ఏర్పాట్లు చేసి, భక్తి గీతాలు హనుమాన్ చాలీసా పారాయణంతో ఆధ్యాత్మిక మార్గంలో గ్రామ గాంధీ చౌరస్తాలో పాటు,జెండాగల్లి, ఉరడమ్మ ప్రాంతంలో గ్రామ పెద్దలు,యువకులు ముందుకు వచ్చి ఏర్పాట్లు చేశారు, స్మార్ట్ ఫోన్ల యుగంలో యువత తమ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపడం అందర్నీ ఆశ్చర్యానికి ఆనందానికి గురిచేస్తుంది, 40 ఏళ్ల క్రితం గ్రామంలో ఇలాంటి





భక్తి వాతావరణం ఉండేది, తెల్లవారుజామునే భక్తి పాటలతో ఊరంతా మేల్కొనేది, ఈ క్రమంలో యువకులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వ్యసనాలవైపు యువత ఆకర్షితులవుతున్న నేటి రోజుల్లో ఆధ్యాత్మిక కార్యకలాపాలలో నిమగ్నం కావడం గొప్ప మార్పుకు సంకేతం, భక్తి మార్గం వల్ల క్రమశిక్షణ ఏకాగ్రత పెరుగుతాయని ఇది వారి భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని మేధావులు పండితులు అభిప్రాయపడుతున్నారు. ఆధ్యాత్మిక మార్గంలో జిల్లాలోనే భిక్కనూరు పట్టణం ఒక ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతోందని స్థానికులు కొనియాడుతున్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి , మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లామద్నూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారంజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష వ్రాస్తున్న విద్యార్థుల హాజరు శాతం, సౌకర్యాల పై విద్యా శాఖ అధికారి రాజు ను అడిగి తెలుసుకొని, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య , భద్రత దృష్ట్యా వైద్య సిబ్బంది, అవసరమైన మెడిషన్ ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి సీతాలమ్మ కల్యాణ మహోత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 28



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి -- సీతాలమ్మ కల్యాణ మహోత్సవం శనివారం రోజున రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ పద్ధతుల్లో స్వామి-అమ్మవార్ల కల్యాణం అత్యంత వైభోపేతంగావైభోపేతంగా నిర్వహించారు కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి అభ్యర్థుల ఎంపిక





కామారెడ్డి , మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వైస్ చైర్మన్, మెనెజింగ్ డైరెక్టర్ (SATG), హైదరాబాద్ తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ వారి ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ అనుమతితో తేదీ :28.03.2026 నాడు ఇందిరా గాంధీ స్టేడియం, కామారెడ్డి జిల్లా నందు తెలంగాణ క్రీడా స్పోర్ట్స్ స్కూల్స్ లో నాల్గవ తరగతి అడ్మిషన్స్ కొరకు జిల్లా స్థాయి సెలెక్షన్స్ ప్రక్రియ జిల్లా యువజన, క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. ఈ ప్రక్రియలో (09) అంశాల నందు పిల్లల శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించబడినవి. ఈ పోటీల్లో కామారెడ్డి జిల్లాకు చెందిన 25 మండలాల నుండి దాదాపు (80) మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి సామర్థ్యములను నిరూపించుకోవటం జరిగింది. వీరిలో రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపిక కొరకు ఎంపిక అయిన (10) మంది విద్యార్థిని (10) విద్యార్థులు ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సెక్రటరీ. హీరాలాల్, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ నా+ఖీ సెక్రటరీ, పి.వెంకట్, నాయబ్ రసూల్ క్రీడా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కమిటి మెంబెర్స్ నిర్వహించుటకు సహకరించిన వ్యాయమ ఉపాధ్యాయులు సాయి మౌర్య , వై నర్సింహారెడ్డి, నరేష్ రెడ్డి, అనిల్ కుమార్, లక్ష్మన్ రాథోడ్, పి.అశోక్, కేసురేష్, జె మోహన్ రెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి, బి అరుణ, కే. స్వప్న , యం. విజయ లక్ష్మి, బి. రేణుక, పి సంజీవులు , జిల్లా యువజన, క్రీడల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## హోటల్ పై సీల్ సప్లై అధికారులు మెరుపు దాడి



తెలంగాణ పత్రిక రిపోర్టర్ మండలం మార్చి 28..

బోధన్ పట్టణంలో సివిల్ సప్లై అధికారులు హోటల్ లపై దాడి చేసిన సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ హనుమాన్ ఆర్ ఐ నాగేశ్వరరావు సాయిలు బోధన్ శకర్ నగర్ దావత్ హోటల్ పై దాడి చేయగా రెండు గృహ వినియోగదారులు వాడుకునే సిలిండర్ లు డొమెస్టిక్ హోటల్లో వాడుకుంటున్నారు అనంతరం బాబాయ్ టిఫిన్ సెంటర్ హోటల్ పై దాడి చేయక అందులో గృహ వినియోగదారులు వాడుకునే. డొమెస్టిక్స్ సిలిండర్ టిఫిన్ సెంటర్లో ఉపయోగించుకుంటున్నారు. బోధన్ రాకస్పేట్ ఏరియాలో సివిల్అధికారులు తనిఖీలు నిర్వహించక ఈరోజు శనివారం మూడు సిలిండర్లను పట్టుకోవడం జరిగింది డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్న యజమానులపై కేసు నమోదు చేశామని డిటి. తెలిపారు. డి టి హనుమాన్. జిపిఓ గిర్ధవర్ నాగేశ్వరరావు హైమద్ వీరందరూ కలిసి సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు.

## గూడూరు నియోజకవర్గం కోసం సన్నాహక సమావేశం



పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంమార్చి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో జరిగిన పత్రికా సమావేశంలో, గూడూరు నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ... ఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్. డీ లిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) బిల్లును స్వాగతిస్తూ... గూడూరు మండలం.... పాత తాలూకా మరియు సమితి... గతంలో గూడూరు కేంద్రంగా పరిపాలన అందించినటువంటి పేరు పొందిన ప్రాంతంగా... అన్నీ అవకాశాలు ఉన్నాయి. గూడూరుకు అన్నీ రకాల అర్హతలు ఉన్న కారణంగా, ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం... రానున్న రోజుల్లో... గల్లీ నుండి ఢిల్లీ వరకు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు అలాగే కుల సంఘాలు, అన్నీ వర్గాల ప్రజలను కలుపుకొని, తేదీ: 01/04/2026 నా గూడూరు లో సమావేశం ఏర్పాటు చేస్తామని, దీనికి అందరు సహకరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, తెరాస మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, జలగం సంపత్ రావు , ఎం సి పి ఐ నాయకులు, సర్పంచ్ గుండెల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసన జ్వాల

**-మెడికల్ బోర్డును అమలు చేయాలి వాసర్ల జోసెఫ్**



గోదావరిఖని మార్చి 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి.)

ఆర్జి 1 జీడికే లెవెన్ ఇంక్లైన్లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీల ప్రదర్శన చేపట్టారు సింగరేణిలో మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్తో సింగరేణి వ్యాప్తంగా అన్ని బొగ్గు గనులను డిపార్ట్మెంట్లపై టీబీజీకేఎస్ నిరసన కార్యక్రమాన్ని వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమకొండలో పిచ్చికుక్కల స్వైరవిహారం

**-మనుషులపై దాడులు చేస్తున్న కుక్కలు**

కామారెడ్డి ,మార్చ్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఇటీవల పిచ్చికుక్క లు చిన్నపిల్లలు పెద్దలు అని తేడా లేకుండా దాడులు చేస్తూ గాయాలపాలు చేస్తున్నాయి. గత 15 రోజుల క్రితం పనగట్ల మటన్ మార్కెట్ వద్ద చిన్న పిల్లలకు పిచ్చికుక్క కసి తీవ్ర గాయాలు గురికాగా హైదరాబాదులో ట్రీట్మెంట్ పొంది ఈ మధ్యనే కోరుకున్న సంగతి నాకు తెలిసిందే ఈ సంఘటన జరిగి 15 రోజులు కాకముందే శనివారం శాంతినగర్ లో మరో పిచ్చికుక్క ముగ్గురిపై దాడి చేసి కరిచింది దీనితో ఒక వృద్ధ మహిళలు తీవ్ర గాయాల పాలయ్యారు. శాంతినగర్ కు చెందిన బ్రహ్మయ్య గారి వెంకప్ప అనే వృద్ధురాలపై మరో నలుగురిపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేసింది శాంతినగర్ లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు పిచ్చికుక్కల ను అరికట్టేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గేదలకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు నిర్వహించిన- సర్పంచ్ పసుల మల్లేష్

తెలంగాణ పత్రిక ఆమనగల్ మార్చ్ 28



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని జంగారెడ్డిపల్లి గ్రామంలో పశు వైద్య సిబ్బంది ఉచితంగా ఆవులు, గేదలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల మందులు సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో డాక్టర్ విజయ్ కుమార్ టీకాలు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జంగారెడ్డిపల్లి గ్రామ రైతులు మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కోర్టులో విజయవంతంగా లోక్ అదాలత్

కామారెడ్డి , మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రారంభ సమావేశం కామారెడ్డి ప్రధాన జిల్లా న్యాయమూర్తి కోర్టు హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. చి. వి. ఆర్. ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించేందుకు ఉత్తమ వేదికగా నిలుస్తాయని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో ఇవి అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా, ఆయన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987 (1995లో అమల్లోకి వచ్చినది) ప్రాముఖ్యతను వివరించి, మహాత్మా గాంధీ సిద్ధాంతాల ఆధారంగా లోక్ అదాలత్ ఏర్పాటయ్యాయని తెలిపారు. న్యాయ వ్యవస్థపై ఉన్న భారం తగ్గించడంలో , సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో లోక్ అదాలత్ లు ముఖ్యమైన సాధనమని అన్నారు. జిల్లా న్యాయమూర్తి ఉ చైర్మన్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి మార్గదర్శకత్వంలో శనివారం జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించబడింది. కామారెడ్డి, బాన్స్వాడ, బిచ్కుంద , ఎల్లారెడ్డి కేంద్రాలలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ వివాదాలు, రాజీ చేసుకునే క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, భూ వివాదాలు, ప్రామిసరీ నోట్ కేసులు, ఆస్తి వివాదాలు, కార్మిక సమస్యలు, ప్రీ-లిటిగేషన్ కేసులు విస్తృతంగా పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, లోక్ అదాలత్ రెండు పక్షాలకు లాభదాయకమైన ("విన్-విన్") పరిష్కారం అందిస్తాయని, దీని ద్వారా సమయం, ధనం , మానసిక ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ బంధువులు, స్నేహితులకు కూడా లోక్ అదాలత్ విధానం గురించి అవగాహన కల్పించాలని కోరారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో ప్రీ-సిట్టింగ్ చర్చలు , మధ్యవర్తిత్వం (మేడియేషన్)ఎ ద్వారా వివాదాలు పరిష్కరించబడుతున్నాయని,ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి టి. నాగరాణిసభకు స్వాగతం పలికి, లోక్ అదాలత్ ల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, ప్రభుత్వ శాఖలు అందించిన సహకారం కీలక పాత్ర పోషించింది. లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చిన పక్షాలకు సెటిల్‌మెంట్ ఆర్డర్లు వెంటనే అందజేయబడినాయి. ఈ కార్యక్రమంలో డా. సుమలత (సీనియర్ సివిల్ జడ్జి) కె. సుధాకర్ (ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి), బి. దీక్ష (మొబైల్ మేజిస్ట్రేట్), చంద్రశేఖర్ (సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్), బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రమేష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, ఎ.పి.పి.ఓ. రాజిని, సభ్యులు సిద్ధా రాములు, శంకర్ రెడ్డి, శివరాత్రి ప్రతాప్, శ్రవణ్ గౌడ్, సలీమ్, శబానా బేగం, జగన్నాథం, శ్రీధర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంథ్య నాయక్, సూపరింటెండెంట్లు భుజంగరావు, వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి, ఖాన్, శ్రవణ్, పరా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి అన్ని వర్గాల ప్రజలు లోక్ అదాలత్ లను వినియోగించుకొని త్వరిత, తక్కువ ఖర్చుతో కూడిన, శాశ్వత, స్నేహపూర్వక న్యాయ పరిష్కారాన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతానికి తోడ్పడిన అన్ని భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకమట్టి పర్మిషన్ కోసం ప్రజలు ఇబ్బందులు

**-ఇందిరమ్మ ఇల్లు కట్టలేక ఇబ్బందులుపడుతున్న లబ్ధిదారులు.**

**-రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి వెంకన్న.**

గోదావరిఖని మార్చి 28(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).

అంతర్గాము మండలం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే మండలంలోని రెవెన్యూ అధికారులు ఇసుక మట్టి పర్మిషన్ లేదు అని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక మట్టి లేక ఇండ్లు నిర్మాణం ఆగిపోతున్నాయి పేద ప్రజలకు ఇండ్లకు ఇసుక మట్టి సులభంగా దొరికే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ప్రత్యేకంగా సబ్సిడీతో అందించే విధంగా ఇవ్వాలి ప్రభుత్వం ఉచితం అని చెప్పినప్పటికీ రెవెన్యూ అధికారులు పర్మిషన్ కోసం తింపుకుంటున్నారని దీనివల్ల పేదలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి రాష్ట్రంలోని ఏ మండలంలోని లేనివిధంగా అంతర్గాం మండలంలోని జరుగుతుందని పర్మిషన్ల కోసం ఇబ్బంది గురి చేస్తున్నారు. గ్రామాల్లో ఇసుక మట్టి సొంతంగా తీసుకుంటున్న అధికారులు ఇబ్బంది పెడుతున్నారు . అధికారులు ప్రజలకు సహకరించి పేద ప్రజల నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇల్లు పూర్తయ్యే విధంగా చూడాలని, లేని యెడల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# డాక్టర్ సంతోష్ కుమార్ గుప్తాపై దాడి హేయ మైనది

**-నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలి:**

**-డిసిసి జిల్లా మాజీ అధ్యక్షులుకైలాస్ శ్రీనివాస్ గుప్తా డిమాండ్**

కామారెడ్డి, మార్చి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్ గుప్తా గారిపై ఒక వర్గం వారు భౌతిక దాడికి పాల్పడటం అత్యంత విచారకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ కైలాస్ శ్రీనివాస్ గుప్తా గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: సమాజానికి సేవ చేసే వైద్యులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యంలో ఆందోళనకరం. డాక్టర్ సంతోష్ కుమార్ పై అకారణంగా దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తులను పోలీసులు తక్షణమే గుర్తించి, అరెస్టు చేయాలి. బాధ్యులపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, చట్టపరంగా తగిన శిక్ష పడేలా చూడాలి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిర్మల్ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడాలని పోలీసు శాఖను కోరారు. వైద్యులకు మరియు ఆర్యవైశ్య సమాజానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.



# కామారెడ్డిబల్దియా కమిషనర్, టీపీవోలను సరెండర్ చేయాల్సిందే

**-కౌన్సిలర్ల ఏకగ్రీవ తీర్మానం**

కామారెడ్డి ,మార్చ్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణసమస్యల పట్ల స్పందించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టీపీవో గిరిధర్ను సరెండర్ చేయాలని కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కామారెడ్డి పట్టణ సమస్యల పట్ల స్పందించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,టీపీవో గిరిధర్ను సరెండర్ చేయాలని కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ ఇప్ప ఉమారాణి అధ్యక్షతన బల్దియా ఛైర్మన్ ఇప్ప ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీఓ గిరి పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం నుంచే సమస్యలపై వాడీవేడిగా చర్చ సాగింది. పలువురు అధికారులపై కౌన్సిలర్లు ఫైర్ అయ్యారు. సమావేశం మొదటి నుంచి కమిషనర్ తీరుపై కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంలో అడ్మినిస్ట్రేషన్ ఫెయిల్ అయిందని ఆరోపించారు. దానికి కారణం కమిషనరేనని పేర్కొన్నారు. తన ఫోన్ సైతం లిఫ్ట్ చేయట్లేదని ఛైర్మన్ ఆవేదన.. ఈ సందర్భంగా ఛైర్మన్ స్పందిస్తూ.. తన ఫోన్ కూడా కమిషనర్ లిఫ్ట్ చేయరని, సమస్యలపై చర్చించేందుకు ఛాంబర్కు రావాలని సమాచారం ఇచ్చినా రావట్లేదని పేర్కొన్నారు. దీంతో ఛైర్మన్ పరిస్థితే ఇలా ఉంటే ఎలా అని కౌన్సిలర్లు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. టీపీవో గిరిధర్ సైతం పనుల్లో అలసత్వం ప్రదర్శించారని వారు ఆరోపించారు.



# పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకారం

తెలంగాణ పత్రిక మార్చి 28

మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కొత్త ప్రిన్సిపాల్‌గా సరికొండ రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు హర్షాతిరేకంగా స్వాగతం పలికారు. సరికొండ రామకృష్ణ గతంలో సరూర్ నగర్ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తూ పదోన్నతి పొందారు. పదోన్నతితో ప్రిన్సిపాల్‌గా పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్ గా ఉన్న జి. ఉపేంద్ర నుండి అధికారికంగా చార్జ్ స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు నారాయణరావు, మురళీకృష్ణ, పరశురాం, శ్రీలత, నాన్ టీచింగ్ స్టాఫ్ యూడీసీ రాందాస్ శ్రీనివాస్, సాయికుమార్, ఉపేందర్, గోపాల్, వీరభద్రం, రహీం, అటెండర్లు చిలకమ్మ, అబ్రహం తదితరులతో పాటు మాజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు కూడా పాల్గొని పుష్పగుచ్ఛం అందించి కొత్త ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# కెమెరాలతో దొంగతనాలకు అడ్డుకట్ట

**-మెదక్ పట్టణంలో 60 కెమెరాల ఏర్పాటు**

మెదక్ ప్రతినిధి(తెలంగాణ /పత్రిక మార్చి 28

ప్రజల సహకారంతో విస్తృతంగా కెమెరాల ఏర్పాటు ఒక్కో కెమెరా వంద మంది పోలీసులతో సమానంమెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానమని ఆయన అన్నారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ , మాజీ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ప్రారంభోత్సవాన్ని శనివారం జిల్లా ఎస్పీ హాజరై ప్రారంభించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. దొంగతనాలు, చోరీలు



జరిగితే సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను సులభంగా గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. ఇప్పటికే అనేక కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడినట్లు వెల్లడించారు.జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతో మరింత భద్రత కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి కాలనీ,



గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలపై నియంత్ర సాధ్యమవుతుందని సూచించారు.దాతలకు జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, టౌన్ సీఐ మహేష్, ప్రజాప్రతినిధులు, దాతలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంచలనం సృష్టించిన వృద్ధులపై దాడి కేసు ఛేదన









**-నాలుగున్నర తులాల బంగారం రికవరీ, వాహనం స్వాధీనం**
**-ముసుగు ధరించి దాడి... 48 గంటల్లోనే నిందితుడు అరెస్ట్**
**-ప్రత్యేక బృందాలతో వేగవంతంగా కేసు ఛేదించిన పోలీసులు**
**-మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస్ రావు**

మెదక్ ప్రతినిధి, మార్చి28(సిరి న్యూస్)

చిన్న శంకరంపేట మండలంలోని జంగరాయి గ్రామంలో వృద్ధ దంపతులపై పట్టపగలు దాడి చేసి దోపిడీకి పాల్పడిన సంచలన కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ రావ్ వెల్లడించారు.జంగరాయి గ్రామానికి చెందిన తమ్మల నర్సింలు (48) ఫిర్యాదు మేరకు ఈ నెల 25న మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి ముసుగు ధరించి వారి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న వృద్ధ దంపతులు తమ్మల అంజయ్య (85), సావిత్రమ్మ (80)పై ఇనుప రాడ్డుతో దాడి చేసి, వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితుడిని గుర్తించారు. శనివారం ఉదయం 9 గంటలకు తూప్రాన్ బస్ స్టాప్ వద్ద వరిగే వెంకట నారాయణ (40)ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల వాసి కాగా, ప్రస్తుతం తూప్రాన్‌లో నివాసం ఉంటున్నాడు. నిందితుడి వద్ద నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెల తాడు,ఒకటిన్నర తులాల గొలుసు, అర్ధ తులం బంగారు ఉంగరం, నేరానికి వినియోగించిన టీవీఎస్ ఎక్సల్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సుమారు నాలుగున్నర తులాల బంగారం రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. దర్యాప్తులో నిందితుడు అప్పులు తీర్చుకోవడం కోసం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దోపిడీకి పాల్పడినట్లు ఆయన వెల్లడించారు. బాధితులు తనకు




పరిచయం ఉన్న బంధువులేనని తెలిసినా, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి పథకం ప్రకారం నేరానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచనలతో రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ శంకరంపేట్ ఎస్సై నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు కృషి చేసి కేసును ఛేదించాయి. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.ఇలాంటి ఘటనల నేపథ్యంలో ప్రజలు అపరిచితులపై నమ్మకం ఉంచకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

# పటిష్టంగా యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు







**-ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**

మెదక్ ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 28

ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి ధాన్యం కొనుగోలులో రైతులు దళారులను ఆశ్రయించ వద్దు అకాల ,వడగండ్ల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4'45'466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు. రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి... దేవ్ కుమార్.. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, ట్రాన్స్పోర్ట్ అధికారిణి శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్.. ఈ నంబర్లకు ఫిర్యాదు చేయండి

తెలంగాణ పత్రిక మార్చి 28

హైదరాబాద్: ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. అందరూ బెట్టింగ్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, 9490616555 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో జరుగుతున్న ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పైనా ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు.



## రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**-రోడ్డు ప్రమాదాలను నివారించాలి**
**-మత్తు పదార్థాలపై నిఘా పెంచాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 28

రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల నిర్మూలనపై సమావేశ నిర్వహించారు . కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరాలన్నారు. రోడ్ల పై పెండింగ్ లో ఉన్న సి సి కెమెరాలు సిగ్నల్స్ విద్యుత్ దీపాలు సైన్ బోర్డులు, గుంతలు పూడ్చి పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు. విద్యాసంస్థల్లో, కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్ల పై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు. మత్తు పదార్థాలపై నిఘా పెంచాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువకులు భవిష్యత్తు కోల్పోకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించవచ్చని, విద్యాలయాల్లో,మెడికల్ షాపుల్లో, పరిశ్రమలలో నిరతరం మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. మత్తు తో జీవితాలు చిత్తు అయిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ కు జిల్లా స్థాయిలో శిక్షణ

**-26 మంది క్షేత్రస్థాయి శిక్షకులు**
**-కలెక్టరేట్ ఆఫీసులో సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ కు శిక్షణ**
**-జనాభా లెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**-అదనపు కలెక్టర్ నగేష్**





మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 28

జనగణన - 2027 ఫేస్ - 1 గృహాల జాబితా, గృహ గణన (హూ) నిర్వహణలో భాగంగా , సెన్సెస్ ఫీల్డ్ ట్రేనర్స్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం, శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లి హాజరై, వారికి జనగణనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జనగణన నాణ్యత క్షేత్రస్థాయి కార్యకర్తలపైనే ఆధారపడి ఉంటుందని వారికి సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని ఆమె ఫీల్డ్ టీమ్‌లను కోరారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే బాధ్యత వారిపైనే ఉంటుంది , శిక్షణా మాడ్యూల్‌ను సమర్థవంతంగా అర్థం చేసుకోవాలని జనాభా గణన ప్రక్రియ సమయంలో సజావైన సమన్వయాన్ని కూడా పాటించాల్సి ఉంటుంది వారు పేర్కొన్నారు.

## ఓంకారేశ్వర ఆలయానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక మర్చి 28 రంగారెడ్డి:

మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా ఆలయ నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి దగ్గర ఆధునిక గోశాలకు సైతం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కుటుంబసమేతంగా మంచిరేవు వీరభద్రస్వామి ఆలయం వద్ద గోపూజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చారిత్రక వీరభద్రస్వామి ఆలయ సమీపంలో ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మిస్తున్నారు. రూ.700 కోట్లతో 8 ఎకరాల్లో దేవాలయం నిర్మాణం జరగనుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ ఎన్నికల్లో న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన హైదర్ సాయిపేట నివాసి

-న్యాయవాది నగేష్ బానోతు విజయం
-హర్షం వ్యక్తం చేసిన హైదర్ సాయి పేట గ్రామస్తులు

తెలంగాణ పత్రిక మార్చి 28



రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా న్యాయవాది నగేష్ బానోతు అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేట గ్రామానికి చెందిన ఆయన మారుమూల గ్రామంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ప్రస్తుతం న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా విప్లవ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డారపు రవికుమార్, ఉపాధ్యక్షుడిగా రమేష్ కుమార్ బొడ్డు తదితరులు విజయం సాధించారు. న్యాయవాది నగేష్ బానోతు గెలుపుపై తోటి న్యాయవాదులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది నగేష్ బానోతు మాట్లాడుతూ తనను గెలిపించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

తెలంగాణ పత్రిక మార్చి 28



ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు వరంగల్ క్రాస్ రోడ్ మథర్ తెరెస్సా కాలనీ లో 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగం గా ప్రభుత్వ కాళీ ప్రదేశలలో పెరిగిన చెత్త మరియు చెట్లను జీజదీ సాయం తో శుభ్రపరుస్తున్న పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ చేయిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. కాళీ స్థలాల్లో పేరుకున్న చెత్త వల్ల ఈ ప్రాంత ప్రజలు నిత్య ఇబ్బందులు పడుతూ వున్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రగతి ప్రణాళిక పనుల ధ్వారా ఇబ్బందులకు పరిష్కారం దొరకటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మథర్ తెరెస్సా కాలనీ వాసులకు అనునిత్యం అందుబాటులో వుంటూ వారికీ ఏ ఇబ్బంది వచ్చినా అందరికంటే ముందు ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తున్న భూక్యా సురేష్ నాయక్ కి ధన్యవాదములు తెలిపిన కాలనీ వాసులు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం లో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి

తెలంగాణ పత్రిక మార్చి 28



ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 31 వ వార్డు కి చెందిన దిగుట్ల రామాచారీ ఉమ దంపతులకి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నూతన వస్త్రాలు బహుకరించి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నమ్మి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేరుస్తూ సామాన్య ప్రజల సొంతింటి కలలు నెరవేరుస్తుంది అని దానికి ఈ గృహప్రవేశమే ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, భూక్యా సురేష్ నాయక్, ఖమ్మం కార్పొరేటర్ కోప్పెర ఉపేందర్ , మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గణపారపు వీరయ్య, వెంపటి సురేష్, వెంపటి రవి,పొన్నేకంటి నరసింహ రావు,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఎర్రా శేఖర్ రెడ్డి, జయప్రసాద్ రావు, ఏపూరి తరుణ్,కళ్లెం శేషి రెడ్డి,కొట్టం రంజిత్ రెడ్డి,పోడేటి శ్రీనివాస రావు, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకం

-ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

తెలంగాణ పత్రిక మార్చి 28



గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల కీలకమని తిరుమల పాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పేర్కొన్నారు శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ కార్యక్రమం శనివారం పూర్తి అయింది ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో వార్డు సభ్యులు శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను గ్రామాభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని సూచించారు అనంతరం శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులకు ధ్రువపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ షేక్ సిలార్ సాహెబ్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి డిఓటి యు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో రైట్ అప్, 1 మాట్లాడుతున్న ఎంపీ బాబురావు

-అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎంపీ బాబురావు

తెలంగాణ పత్రిక మార్చి 28

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత విశ్వజ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఎంపీ బాబురావుని మంగళవారం నియమించారు. ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశంలో బాబురావుని జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెల 14 న తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేటటువంటి డాక్టర్ అంబేద్కర్ మహనీయుని యొక్క వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు ఉన్నత ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశంలో ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి స్వేచ్ఛ స్వాతంత్రంతో హక్కులతో జీవించే మహత్తర భాగ్యం కల్పించి రాజ్యాంగాన్ని రచించిన మహా జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకలను ఎంతో ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. మహోన్నత త్యాగశీలి భారతదేశంతో పాటు ప్రపంచాలు గర్వించదగినటువంటి మహోన్నత త్యాగమూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారి వేడుకలను జయప్రదం చేయాలని అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గ్రామాల్లో



మండలాల్లో నియోజకవర్గాల్లో పట్టణాల్లో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించాలని బాబురావు విజ్ఞాపన చేశారు. తమకు ఉత్సవ కమిటీకి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియామకం కావటానికి సహకరించినటువంటి జిల్లా ఉన్నత అధికారులకు, కుల సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

తెలంగాణ పత్రిక మార్చి 28



ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 2 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఇద్దరు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ లోని వెస్ట్ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపార వేత్త కి వాట్సాప్ లో పరిచయమైన వ్యక్తులు ఆన్లైన్ లో ఖీఇ ౖాతీశీ కంపెనీలో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 2 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను 7 లక్షలు రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్స్ అయిన ఎండి. సాదిక్ (35సం), శ్యామ్ బాబు (21సం) లను , తణుకు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, జస.=.ఎ. ఫణిందర్, ఇన్స్పెక్టర్ కొండపర్తి నరేశ్ , ఎస్సై రశీజిత్ కుమార్ , కానిస్టేబుల్స్ వెంకట కృష్ణరావు ,కిషన్ రావు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## టీ టైం ప్రారంభోత్సవం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి





తెలంగాణ పత్రిక మార్చి 28

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డు వరంగల్ క్రాస్ రోడ్ లోని మహేష్ టీ టైం షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, భూక్యా సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఖమ్మం కార్పొరేటర్ కోప్పెర ఉపేందర్,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గనపారపు వీరయ్య, వెంపటి సురేష్, వెంపటి రవి,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,కళ్లెం శేషి రెడ్డి, కొట్టం రంజిత్ రెడ్డి, పొన్నేకంటి నరసింహ రావు, సుంకర రమేష్, గణపారపు మధు,శివలింగం, తరుణ్, శేఖర్ రెడ్డి, పోడేటి శ్రీనివాస రావు, జయప్రసాద్ రావు,ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్
-మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ కి వినతి పత్రం

తెలంగాణ పత్రిక మార్చి 28

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 30న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సెంటర్ ఆఫ్ యూనియన్ ట్రేడ్నియన్స్ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం ఎంఈఓ కి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పదివేలు వేతనం ఇవ్వాలని, నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఏకరూప దుస్తులు అందించాలని, ప్రమాద బీమాను కల్పించాలని , ఈఎస్ఐ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్స్ తో వినతిపత్రం చేయడం జరిగింది. పైన పేర్కొన్న డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని ఈనెల 30వ తారీఖున కలెక్టేడ్ ముందు ధర్నా చేయనట్టు ఈ ధర్నా నువ్వు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటి మండల కార్యదర్శి వశిపొంగ వీరన్న మాట్లాడుతూ 30వ తారీఖున జరిగే ధర్నాకు మండలం నుంచి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీల నెరవేర్చకపోతే భవిష్యత్తులో మరిన్ని



పోరాటాలు నిర్వహిస్తామని సందర్భంగా ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నాయకురాలు పద్మ, చుంచు ఉపేంద్ర, భాగ్యమ్మ ,ఉప్పలమ్మ , పుష్ప తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# ఇరాన్ నేత మొజ్తబా ఖమేనీ కూడా మరణించే ఉంటాడు

-మొదటిపేజీ తరువాయి

అమెరికాలోని మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్లో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా కార్యకలాపాల వల్ల ఇరాన్ బలహీనపడిందని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఇరాన్ సైనిక సామర్థ్యాలను నిర్మూలించడంలో అమెరికా దళాలు అంచనాలకు మించి పనిచేశాయని ఆయన అన్నారు. 'ఇరాన్ నౌకాదళం అంతమైపోయింది. అదంతా అఖాతపు అడుగున మునిగిపోయింది.. వారి వైమానిక దళం పూర్తిగా, సమూలంగా నాశనమైంది. వారి విమాన నిరోధక, సమాచార ప్రసార సామర్థ్యాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. అంతేకాదు, ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తి కూడా నాశనమైంది. వారి నాయకులందరూ చనిపోయారు.. వారి సుప్రీం లీడర్ ఇక సర్వోన్నతుడు కాదు. ఆయన మరణించారని ట్రంప్ అన్నారు. ఇరాన్ ఆయుధ నిల్వలను తాము చిన్నాభిన్నం చేస్తున్నామని, ఎవరూ ఊహించని స్థాయిలో వారి క్షిపణి, డ్రోన్ కర్మాగారాలను ధ్వంసం చేస్తున్నామని ట్రంప్ తెలిపారు. వారి రక్షణ పారిశ్రామిక స్థావరాన్ని తుడిచిపెట్టేశామని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆయతొల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత, ఆయన కుమారుడైన మొజ్తబా ఖమేనీ ఇరాన్ బాధ్యతలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. ఆయన ఇరాన్ రాజకీయాల్లో అత్యంత శక్తివంతుడిగా, వివాదాస్పద వ్యక్తిగా పేరు పొందారు. అయితే, ఆయన బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఇటువంటి వార్తలు రావడం గమనార్హం. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారికంగా ధృవీకరించలేదు, ఖండించలేదు. సాధారణంగా ఇరాన్ తన అత్యున్నత నాయకుల ఆరోగ్య స్థితిగతులను అత్యంత రహస్యంగా ఉంచుతుంది. గతంలో కూడా అలీ ఖమేనీ ఆరోగ్యంపై అనేక పుకార్లు వచ్చినప్పుడు ఇరాన్ నిశ్శబ్దంగానే ఉంది. ఇదే క్రమంలో వెనిజులా, ఇరాన్ తర్వాత క్యూబాపైనే అమెరికా సైన్యం దాడులు జరపనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. వెనిజులా, ఇరాన్పై అమెరికా సైన్యాలు విజయం సాధించాయని ట్రంప్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికా సైన్యపు విజయాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం ఇటీవలి వారాల్లో క్యూబా నాయకత్వంలోని కొన్ని వర్గాలతో చర్చలు ప్రారంభించాం.. అమెరికా సైన్యం క్యూబాపై ప్రత్యక్ష సైనిక చర్యకు పాల్పడవచ్చని ' అని కూడా ఈ సందర్భంగా ట్రంప్ చెప్పారు. కొన్నిసార్లు సైన్యాన్ని ఉపయోగించాల్సి వస్తుంది. అన్నట్టు తర్వాతి వంతు క్యూబాదే' అని అన్నారు. ఈ మాటలు అన్నతర్వాత ట్రంప్ మరలా.. నేను అలా అనలేదని అనుకోండి అని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో జరగబోయే సైనిక ఘర్షణను నివారించే ప్రయత్నంలో తమ దేశం అమెరికాతో చర్చలు జరుపుతోందని క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ అంగీకరించారు. ఇప్పటికే అమెరికా ఆంక్షల వల్ల క్యూబాకు సరఫరా అయ్యే చమురు దిగుమతులు తగ్గాయి. దీంతో విద్యుత్ ప్లాంట్లు, రవాణాను నడపడానికి ఆధారపడే చమురు లేక క్యూబా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. జనవరిలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోని ఆయన భార్యని పట్టుకోవడానికి అమెరికా చేపట్టిన ఆపరేషన్కు ముందు.. క్యూబాకు అవసరమైన చమురులో అధిక భాగం వెనిజులా సరఫరా చేసింది. కానీ ఆ తర్వాత వాషింగ్టన్ ఒత్తిడితో కారకాస్లోని కొత్త ప్రభుత్వం క్యూబాకు చమురు సరఫరాలను నిలిపివేసింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143